క్లుప్తంగా

కంటి వెలుగుపై శిక్షణ

మధిర: మండలంలోని దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం దెందుకూరు, బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బందికి తెలంగాణ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా శిక్షణ పొందిన డేటా ఎంట్రీ ఆపరేటర్ వి.కిరణ్ కుమార్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది రమాదేవి, గోవింద్, కౌసల్య, కొండయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 18న స్విమ్మింగ్ పోటీలు

మధిర: మాజీ సీఎం, దివంగత ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఈనెల 18న మధిర చెరువులో రెండు రాష్ట్రాల స్థాయి స్విమ్మింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు టీడీపీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మల్లాది హన్మంతరావు, చెరుకూరి కృష్ణారావు తెలిపారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచే వారికి రూ.5,116, రూ.4,116, రూ.3,116 నగదు బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు పోటీలకు హాజరు కావాలని ఓ ప్రకటనలో సూచించారు.

18లోగా ఫీజు చెల్లించాలి

కల్లూరు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు సెమిస్టర్ 1, 3, 5 పరీక్షల ఫీజు ఈనెల 18 లోపు చెల్లించాలని మధిర స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒకటి సెమిస్టర్ పరీక్షలు ఫిబ్రవరి 11 నుంచి 17 వరకు, సెమిస్టర్ మూడు పరీక్షలు 20 నుంచి 26 వరకు, సెమిస్టర్ ఐదు పరీక్షలు 27 నుంచి మార్చి 6 వరకు జరుగుతాయన్నారు. పరీక్ష ఫీజు చెల్లించే విద్యార్థులు మీ సేవలో కానీ టీఎస్ ఆన్‌లైన్‌లో కానీ చెల్లించాలన్నారు. పూర్తి వివరాలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మధిర 7382929694 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ఘనంగా అయ్యప్ప మాలధారుల ఇరుముడి



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే రాములునాయక్

కొణిజర్ల: మండలంలోని తుమ్మలపల్లిలో మంగళవారం అయ్యప్ప మాలధారుల ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గత 40 రోజులుగా దీక్షలు నిర్వహించిన అయ్యప్ప మాలధారులు స్థానిక కోదండ రామాలయంలో ఇరుముడులతో శబరిమలైకు బయలుదేదారు. ఈ కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ హాజరై పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బ్రహ్మం, శ్రీను, కృష్ణయ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

కారేపల్లి: కారేపల్లి, కామేపల్లి మండల స్థాయి క్రికెట్ పోటీలను కారేపల్లి హైస్కూల్ గ్రౌండ్‌లో మంగళవారం ప్రారంభమైయ్యాయి. సంక్రాంతి, జూపల్లి వినోద ద్వితీయ వర్ధంతి సందర్భంగా.. ఈ పోటీలను బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్‌యాదవ్, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావులు ప్రారంభించారు. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.15,016లు, ద్వితీయ బహుమతిగా రూ.10,016లతో పాటు, షీల్డులను అందజేయనున్నట్లు నిర్వాహకులు రాము రజక్, ఆర్ఎంపీ చందూ, అశోక్‌లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వీరన్న, వెంకటేశ్వర్లు, జి.నాగేందర్, షేర్‌పాషా, శ్రీను, హరీష్, అచ్చయ్య, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీతోనే సురక్షిత ప్రయాణం

పెనుబల్లి: ప్రజలకు ఆర్టీసీ ద్వారానే సురక్షిత రవాణా సదుపాయం అందుబాటులో ఉంటుందని సత్తుపల్లి ఆర్టీసీ మేనేజర్ యూ.రాజ్యలక్ష్మి తెలిపారు. మంగళవారం పెనుబల్లి మండలంలోని గౌరారం గ్రామస్తులకు ఆర్టీసీ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రుద్రజారాణి, సెక్రటరీ గాయం రామారావు, కిన్నెర ఆనందరావు, నరసింహారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్థలం వితరణ

వేంసూరు: మండలంలోని చౌడవరం పంచాయతీ కార్యాలయం నిర్మాణానికి వసుమర్తి సీతారామయ్య, గౌరమ్మ జ్ఞాపకార్థం కుమారులు వసుమర్తి సత్యనారాయణ, కృష్ణారావు, నాగేశ్వరరావు, 2 కుంటల భూమిని మంగళవారం వితరణగా అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ గాయం సద్గుణవతి, పల్లెవాడ మాజీ సర్పంచ్ రాంబాబు, గోపాలరావు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

కల్లూరు రూరల్: మండలంలోని చెన్నూరు వెంకట రామాపురం ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, రావికంపాడు పాఠశాలల విద్యార్థులకు తోపుడుబండి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తోపుడుబండి ఫౌండేషన్ అధినేత సాదిక్ అలీ మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అప్పారావు, రజిత, పద్మ, బోయినహరీష్, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఎన్నెస్పీ క్వార్టర్స్

- ముగిసిన క్వార్టర్స్ కాల పరిమితి
- ఇంకా తొలగించని భవనాలు
- నేడో, రేపో అన్నట్టుగా పరిస్థితి



చెత్త, పిచ్చిమొక్కలతో కప్పేసిన దృశ్యం



శిథిలమైన ఎన్నెస్పీ క్వార్టర్ల సముదాయం

తల్లాడ: శిథిలావస్థలో ఉన్న ఎన్నెస్పీ క్వార్టర్స్‌ను తొలగించి వాటి స్థానంలో నూతన భవనాలను నిర్మించేందుకు ప్రతిపాదనలు వంపి ఏడాదిన్నర అయినా అడుగు ముందుకు పడలేదు. ఎన్నెస్పీ క్వార్టర్స్ తొలగించలేదు. నూనత భవనాలు నిర్మించలేదు. 42 ఏళ్ల క్రితం ఈ కాలువల తవ్వకాల సమయంలో ఇక్కడ క్వార్టర్స్‌ను నిర్మించారు. తాత్కాలికంగా నిర్మించిన క్వార్టర్స్ శిథిలావస్థకు చేరుకొని నివాస యోగ్యానికి పనికి రాకుండా తయారయ్యాయి. అప్పట్లో 2 ఎకరాల స్థలంలో ఎన్నెస్పీ క్వార్టర్స్, డీఈ, ఏఈ కార్యాలయాలతో పాటు సిబ్బంది నివాసం కోసం క్వార్టర్స్ నిర్మించారు. ప్రస్తుతం డీఈ, ఏఈ కార్యాలయాలు ఉన్న క్వార్టర్స్ మాత్రమే ఉపయోగంలో ఉన్నాయి. ఎన్నెస్పీ సిబ్బంది నివాసం ఉండే క్వార్టర్స్ అన్నీ పనికిరాకుండా పోయాయి. అవి మొత్తం ఖాళీ చేశారు. గోడలు నెర్రలు బాచి పడిపోతున్నాయి. శ్లాబ్ పై భాగం కూడా పెచ్చులూడి పడిపోతున్నాయి. ఇక్కడ సుమారుగా పది క్వార్టర్స్ ఉన్నాయి. వాటిపై కంపచెట్లు, పిచ్చి చెట్లు అల్లుకు పోయాయి. ఈ క్వార్టర్స్‌ను తొలగించి ఎన్నెస్పీ కార్యాలయాల నిర్మాణానికి స్థలం కేటాయించి మిగిలిన స్థలంలో మండల పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్, వ్యవసాయశాఖ కార్యాలయం, తల్లాడ పీహెచ్‌సీ విస్తరణకు కొంత స్థలం కేటాయించి భవనాల నిర్మాణం, ఐసీడీఎస్ సెంటర్, మీటింగ్ హాల్ నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపారు.

రెండేళ్ల క్రితమే ప్రతిపాదనలు..

రెండేళ్ల క్రితం రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తల్లాడ పర్యటనకు వచ్చిన సందర్భంగా ఎన్నెస్పీ క్వార్టర్స్‌ను పరిశీలించి వెంటనే తొలగించి అవసరమైన భవనాలు నిర్మించుకోవాలని ఆదేశించారు. అప్పటి జిల్లా కలెక్టర్ కూడా మంత్రి పక్కనే ఉండటంతో ఆయన వెంటనే నివేదిక పంపాల్సిందిగా సబంధిత అధికారులను ఆదేశించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తల్లాడ పీహెచ్‌సీని 24 గంటల ఆస్పత్రిగా చేయాలని వైద్య ఆరోగ్య శాఖా మంత్రిని కలిసి వినతిపత్రం అందించారు. దీంతో పీహెచ్‌సీకి కూడా కొంత స్థలం కేటాయించనున్నారు. ఇప్పుడున్న మండల పరిషత్ మీటింగ్ హాల్ ఇరుకుగా ఉండి అసౌకర్యంగా ఉంది. దీని స్థానంలో కొత్త మీటింగ్ హాల్ నిర్మించాలని మండల పరిషత్ సమావేశంలో తీర్మానం చేశారు. దీనికోసం ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు రూ.20 లక్షల నిధులు కేటాయించారు. కానీ ఇదంతా జరగాలంటే ప్రిన్సిపల్ సెక్రటరీ నుంచి అనుమతి రావాలి. కానీ ఇప్పటి వరకు అధికారులు నివేదిక పంపలేదు.

శిథిల భవనాలను తొలగించాలి..



నిరుపయోగంగా ఉన్న ఎన్నెస్పీ క్వార్టర్స్‌ను వెంటనే తొలగించాలి. ఎన్నెస్పీ నూతన ప్రభుత్వ కార్యాలయాల భవనాల నిర్మాణానికి అనుకూలంగా ఉంది. శిథిలమైన క్వార్టర్స్‌ను తొలగించి వివిధ ప్రభుత్వ శాఖలకు అవసరమైన భవనాలను నిర్మించాలి. మండల పరిషత్ మీటింగ్ హాల్, ఆస్పత్రి విస్తరణ, ఎన్నెస్పీకి కూడా నూతన భవనాలను నిర్మించుకొనేందుకు అవకాశం ఉంది.

– బొడ్డు వెంకటేశ్వరరావు, తల్లాడ

ఆదేశాలు రాగానే..



ఎన్నెస్పీ స్థలాన్ని ఇతర ప్రభుత్వ శాఖల భవనాల నిర్మాణానికి కేటాయించాలంటే ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. ప్రిన్సిపల్ సెక్రటరీ నుంచి ఆదేశాలు వస్తే ఇతర భవనాలకు అవకాశం ఉంటుంది. అప్పటి వరకు ఎన్నెస్పీ స్థలంలో ఎలాంటి ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించడానికి వీల్లేదు.

– వి.శ్రీనివాసరావు, ఇరిగేషన్ శాఖ డీఈ, తల్లాడ

కేంద్ర మంత్రికి ఘనస్వాగతం



వైరా : కేంద్ర మంత్రి వర్మతో బీజేపీ నాయకులు



బోనకల్ : మాట్లాడుతున్న కేంద్ర మంత్రి వర్మ

వైరా: తల్లాడలో ఏర్పాటుచేసిన రైతు సమ్మేళనంలో పాల్గొనేందుకు వెళ్తున్న కేంద్ర సహకార శాఖ సహాయ, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి బీఎల్.వర్మకు మంగళవారం వైరాలో బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. వైరా రింగ్‌రోడ్ వద్ద మంత్రికి స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, వైరా నియోజకవర్గ కన్వీనర్ కోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ నాయక్, నాయకులు నాగేశ్వరరావు, భద్రయ్య, మల్లికార్జున్, రమేష్, గోపాలకృష్ణ, వెంకటకృష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యాలు వెలికితీయాలి..

బోనకల్ : విద్యార్థుల్లో దాగిన నైపుణ్యాలను వెలికితీయాలని కేంద్ర బీఎల్.వర్మ సూచించారు. మండలంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ.. ఈనెల 20 నుండి 28వ తేదీ వరకు జాతీయ స్థాయిలో జరిగే డ్రాయింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చడం ద్వారా పరీక్ష పే చర్చలో ప్రధాని మోదీతో మాట్లాడే అవకాశం వస్తుందన్నారు. అనంతరం వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తొలుత బీజేపీ నాయకులు మంత్రికి స్వాగతం పలకగా, గురుకుల పాఠశాలల రీజనల్ కోఆర్డినేటర్ జ్యోతి, ప్రిన్సిపాల్ నళిని, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణతో పాటు నాగేశ్వరరావు, అప్పారావు, టీ.పీ.నాయక్, పాపారావు, సురేష్, బిక్షపతి, రవి పాల్గొన్నారు.

కేంద్ర సహాయ మంత్రికి వినతి..

ముదిగొండ: ఖమ్మం జిల్లాలో పర్యటన సందర్భంగా వచ్చిన కేంద్ర సహకార శాఖ సహాయ, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి బీఎల్.వర్మకు ముదిగొండలో మంగళవారం బీజేపీ నాయకులు స్వాగతించి నూతనంగా నిర్మిస్తున్న బైపాస్‌కు అండర్ పాస్ కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు యరబోలు వేణుగోపాల్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

గ్రీన్ ఫీల్డ్ హైవేకు ఎగ్జిట్ ఇవ్వాలని కోరుతూ మంత్రికి వినతి..

వేంసూరు: నిర్మాణంలో ఉన్న గ్రీన్ ఫీల్డ్ హైవేకు వేంసూరు వద్ద ఎగ్జిట్ ఇవ్వాలని కొరుతు మంగళవారం బీజేపీ ఖమ్మం పార్లమెంట్ ఇన్‌చార్జ్ నంబూరి రామలింగేశ్వరరావు నేతృత్వంలో బీజేపీ నాయకులు కేంద్ర సహకార శాఖ సహాయక మంత్రి బీఎల్ వర్మకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు, మండల ఉపాధ్యక్షులు మట్టా ప్రసాద్, శ్రీనివాసరావు, నరేష్, శ్రీను పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి



బోనకల్: మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్

చింతకాని/బోనకల్: ఈ నెల 18న ఖమ్మంలో నిర్వహించే సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా చింతకాని మండలంలోని నాగులవంచ గ్రామంలో, బోనకల్ మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం బహిరంగ సభకు భారీగా జనసమీకరణ చేయాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు పర్చగాని తిరుపతి కిషోర్, ఎంపీపీ పూర్ణయ్య, వైస్ ఎంపీపీ హనుమంతురావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పుల్లయ్య, చేబ్రోలు మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి వెంకట్రామయ్య, నాగేశ్వరరావు, నాయకులు లచ్చయ్య, వెంకటేశ్వరరావు, రమేష్, శ్రీనివాస్, రామారావు, చలమయ్య, ఖాసీం సాహెబ్, గ్రామసర్పంచ్‌లు కుటుంబరావు, కొండలరావు, శ్రీను, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ మహాసభలను..



ఎర్రుపాలెం: పోస్టర్లు ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

తల్లాడ/ఎర్రుపాలెం: టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలు ఈ నెల 13, 14 తేదీల్లో రంగారెడ్డి జిల్లా మన్నెగూడ నందు జరగనున్నాయనీ, ఈ మహాసభలకు ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీకాంత్, ఆ సంఘం మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండారు నాగరాజు, అనుమోలు కోటేశ్వరరావులు అన్నారు. రాష్ట్ర మహాసభలకు ముఖ్య అతిథిగా తెలంగాణా రాష్ట్ర విద్యాశాఖా మంత్రి సబితా ఇంద్రారెడ్డి హాజరౌతారని తెలిపారు. ఈ సందర్భంగా తల్లాడ, ఎర్రుపాలెంలో మంగళవారం టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో మండల అధ్యక్షుడు పర్మానాయక్, ఉపాధ్యక్షుడు పాపయ్య, కోశాధికారి సమ్మయ్య, ప్రగతికుమారి, మోహన్‌రావు, రాధ, నజీమున్నీసా, దాస్, సునీత, బాస్కర్, కృష్ణార్జున్‌రావు, పద్మజ, నీలం అజయ్‌కుమార్, నాగేశ్వరరావు, మహేంద్ర, వెంకటకృష్ణ, రాము, రాజారావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఈ కేవైసీ తప్పని సరి

ముదిగొండ: మండలంలోని వనంవారికిష్టాపురం, చిరుమర్రి రైతు వేదికల్లో మంగళవారం రైతులకు ఈ కేవైసీ కార్యక్రమం నిర్వహించారు. పీఎం కిసాన్ ఈ కేవైసీ కార్యక్రమాన్ని కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకులు మోరం వెంకటేష్ రైతులకు అవగాహన కల్పించి ఈ కేవైసీ నమోదు ఆన్‌లైన్‌లో చేశారు. ఈ సందర్భంగా ఏఓ రాధ మాట్లాడుతూ.. ఈ కేవైసీ ఆన్‌లైన్ చేయించుకోని రైతులకు 13వ విడత పెట్టుబడి సాయం అందదని అన్నారు. ముదిగొండలోని మొక్కజొన్న పంటలను ఏడీఏ కొంగర వెంకటేశ్వరరావు పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

నిధులను సక్రమంగా ఉపయోగించాలి



మాట్లాడుతున్న డీఎల్‌పీఓ ప్రభాకర్‌రావు

ఏన్కూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులను గ్రామాల అభివృద్ధికి సక్రమంగా ఉపయోగించాలని డీఎల్‌పీఓ ప్రభాకర్ రావు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై మండల అధికారులకు మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నుంచి నిధులను పంచాయతీల అభివృద్ధికి ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బయ్యారపు అశోక్, ఎంపీఓ దుగ్గిరాల జయరాజ్, వ్యవసాయాధికారి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

నాయకుడి కుటుంబానికి పరామర్శ

మధిర: మధిర దళిత కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గద్దల చిన్ని మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. అనారోగ్యంతో మృతి చెందిన గద్దల చిన్ని మృతదేహాన్ని మంగళవారం ఆయన సందర్శించి నివాళి అర్పించారు. నివాలులర్పించిన వారిలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రమణ గుప్తా, మున్సిపల్ కౌన్సిలర్లు సుధాకర్, ధనికుమార్, డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, నాయకులు తదితరులు ఉన్నారు.

రైతులకు అవగాహన

వైరా: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా 10 కేంద్రాల్లో అవగాహన తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు తెలిపారు. మంగళవారం స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో జరిగిన రైతు సంఘం సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఖమ్మం వేదికగా జాతీయ వ్యవసాయ విధానం ప్రకటిస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడం హర్షణీయం అన్నారు. స్వదేశీ, విదేశీ కార్పొరేట్ శక్తులు వ్యవసాయ రంగంలోకి చొచ్చుకు వస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణ, నాయకులు సుధాకర్, నాగేశ్వరరావు, చలపతిరావు, శ్రీనివాసరావు, మాధవరెడ్డి, రామారావు, సత్యనారాయణ, కుటుంబరావు, మధు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారం అందించాలి



అంగన్‌వాడీలకు శిక్షణ ఇస్తున్న ఐసీడీపీఓ

బోనకల్: బలహీనంగా ఉన్న పిల్లలకు పోషకాహారాన్ని అందించాలని ఐసీడీపీఓ వీరభద్రమ్మ అన్నారు. మండలంలోని రావినూతల రైతు వేదికలో మంగళవారం అంగన్‌వాడీ టీచర్లకు 13,14 మాడ్యూల్స్‌పై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి బలవర్ధకమైన ఆహారాన్ని అదించే విదానంపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రామాలయంలో తిరుప్పావై ప్రవచనాలు

పెనుబల్లి: మండలంలోని మొండికుంట శ్రీరామాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో మంగళవారం శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల శీతారామానుజాచార్యస్వామి తిరుప్పావై ప్రవచనములు నిర్వహించారు. 26వ రోజు తిరుప్పావై ప్రవచనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ లోకవు సంపదలన్ని చక్కగా పెంచి ఇచ్చేటువంటి వ్రతం తిరుప్పావై వ్రతం అని భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరి వెంకటేశ్వరరావు, కావు హరిబాబు, లక్ష్మణరావు, సుజాత, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో రుణాలు చెల్లించాలి



స్త్రీనిధి రుణాలపై సమీక్షిస్తున్న దృశ్యం

సత్తుపల్లిరూరల్: స్థానిక స్త్రీశక్తి భవనంలో సీఐఎఫ్, బీఎల్, స్త్రీనిధి రివ్యూ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించిన వారికి కొత్త రుణాలు అందిస్తామని డీపీఎం శ్రీనివాస్, స్త్రీనిధి ఆర్ఎం రవీంద్రనాయక్‌లు తెలిపారు. సీఐఎఫ్, బీఎల్, స్త్రీనిధి బకాయిలున్న 20 గ్రామ సంఘాల వీఓఏలు సమావేశంలో ఈ నెల 31వ తేదీకి వసూళ్ల ప్రణాళిక చేసి ఒప్పందపత్రం తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఏపీఎం సుబ్బారావు, ఫామ్ ఏపీఎం జ్యోతి, డీఎంఐ జనార్దన్‌రావు, మేనేజర్ చంటి, సీసీలు రామారావు, శ్రీనివాస్, కృష్ణయ్య, వీఓలు, అకౌంటెడ్, ఆపరేటర్, వివిధ స్త్రీనిధి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమించొద్దు..



క్రషర్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్ రమాదేవి

పెనుబల్లి : క్వారీ నిర్వహణలో నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని తహసీల్దార్ ఎం.రమాదేవి హెచ్చరించారు. మంగళవారం పెనుబల్లి మండలంలోని గౌరారం దేవతల గుట్ట వద్ద ఉన్న క్రషర్ యూనిట్‌ను తహసీల్దార్ ఎం.రమాదేవి పరిశీలించి, అనుమతి పత్రాలను అందజేయాలన్నారు. నిబంధనల మేరకే గుట్టను తవ్వాలని, లీజు ప్రాంతం దాటి గుట్టను తవ్వొద్దని, క్రషర్ నుంచి దుమ్ము లేవకుండా చుట్టూ మొక్కలు నాటాలని సూచించారు. స్థానికులు బాంబు బ్లాస్టింగ్‌లతో ఇబ్బందులకు గురవుతున్నామని ఆమెకు ఫిర్యాదు చేయగా అన్ని రకాల అనుమతి పత్రాలతో తన ముందు హాజరు కావాలని ఆదేశించారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి



సత్తుపల్లి: మాట్లాడుతున్న కొర్రపాటి సాల్మన్‌రాజు

సత్తుపల్లి/తల్లాడ/కల్లూరు: గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షుడు కొర్రపాటి సాల్మన్‌రాజు, తల్లాడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల రఘుపతిరెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాలోత్ హన్సేన్ నాయక్, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన దుర్గాప్రసాద్ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.. సత్తుపల్లిలోని మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ కార్యాలయంలో, తల్లాడలో, కల్లూరులోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన హత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ సభలో ప్రకటించిన అంశాలను గడప, గడపకు తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మైనార్టీ సెల్ తల్లాడ మండల అధ్యక్షుడిగా ఎస్‌కే.మిజోర్నీ ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమాల్లో గోళ్ల అప్పారావు, హాళావత్ వెంకటేశ్వరరావు, పెద్దిరాజు, తోట రాజేష్, కుమారి, శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుదాకర్, తల్లాడ పట్టణ అధ్యక్షుడు నాగిరెడ్డి, కృష్ణారావు, వెంకటేశ్వర్లు, అంజయ్య, నరసింహారావు, కృష్ణార్జున్ రావు, జమాన్, నరసింహారావు, సత్తుపల్లి నియోజకవర్గ టీపీసీసీ సభ్యుడు బైరెడ్డి మనోహర్ రెడ్డి, స్టేట్ ఎస్సీ సెల్ డిపార్ట్‌మెంట్ కన్వీనర్ కొండూరు కిరణ్‌కుమార్, పార్టీ మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస రెడ్డి, మాజీ ఎంపీపీ గోపాలస్వామి, కృష్ణారెడ్డి, రంగా, నాగేంద్ర, సత్యం, కృష్ణ, జనార్దన్, అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ చెల్లించాలి

మధిర: విశ్రాంత ఉద్యోగులకు ప్రతినెలా మొదటి తేదీన పెన్షన్ చెల్లించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మీరాఖాన్ డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మధిర తహసీల్ వద్ద చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న మూడు డీఏ లను వెంటనే ప్రకటించాలని, మెడికల్ రీయంబర్స్‌మెంట్ మొత్తాన్ని రూ. 5లక్షలకు పెంచాలని కోరారు. అనంతరం తహసీల్దార్ రాంబాబుకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు మురహరిరావు, నాగేశ్వరరావు, అనుమోలు భాస్కరరావు, తాళ్లూరి ఆంజనేయులు, సాంబయ్య, ఆశీర్వాదం, మొండితోక ప్రభాకర్, అబ్రహం, రామబ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను వినియోగించుకోవాలి

చింతకాని: ఈ నెల 18 నుంచి తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించనున్న కంటివె వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాసరావు తెలిపారు. చింతకానిలో కంటివెలుగు కార్యక్రమం కరపత్రాలతో మంగళవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంటివెలుగు కార్యక్రమం ద్వారా కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కళ్ల అద్దాలను అందజేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ సుభద్ర, ఉపసర్పంచ్ వేణుగోపాల్, ఎంపీఓ రవీంద్ర ప్రసాద్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సైదులు, ఏఎస్ఎం రత్నకుమారి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి నైపుణ్య శిక్షణ

సత్తుపల్లిరూరల్: నిర్మాణరంగ సంస్థ నేషనల్ అకాడమి ఆఫ్ కన్‌స్ట్రక్షన్, హైద్రాబాద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సహకారంతో మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇస్తోంది. 18 నుంచి 35 సంవత్సరాలలోపు నిరుద్యోగ యువతి , యువకులు నిర్మాణ రంగ కోర్సులపై ఉచిత వసతి, భోజన సౌకర్యంతో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ అన్వర్ బిన్ మోహమ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిర్మాణంలోని స్టోర్‌కీపర్, సూపర్‌వైజర్ స్ట్రక్చర్స్, ల్యాండ్ సర్వేయర్, ఎలక్ట్రికల్, హౌస్ వైరింగ్, ప్లంబింగ్, శానిటేషన్, డ్రైవాల్ పాల్స్ సీలింగ్, వెల్డింగ్, జేసీబీ కోర్సుల్లో ఆసక్తిగల అభ్యర్థులు, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 17 నుంచి మొదటి బ్యాచ్ ప్రారంభమౌతుందని తెలిపారు. శిక్షణ అనంతరం ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశం కల్పించటం జరుగుతుందన్నారు. వివరాలకు 7396129562, 9032504507 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

సకాలంలో వేతనాలు చెల్లించాలి

కల్లూరు: కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం టీపీటీఎఫ్ సమావేశం జరిగింది. సమావేశంలో టీపీటీఎఫ్ మండలాధ్యక్షుడు మేడ రాజు, శ్రీనివాసరావు మాట్లాడారు. ఉపాధ్యాయులకు డిసెంబర్ నెల జీతం సకాలంలో చెల్లించకుండా రైతు బంధు పేరుతో జీతాలు ఆపడాన్ని ఆయన ఖండించారు. సమావేశంలో టీపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి నాగు, రవి, వెంకటేశ్వర్లు, సర్వేశ్వరరావు, శ్రీను, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్య బలోపేతానికి కృషి



సత్తుపల్లి: క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

సత్తుపల్లి: సత్తుపల్లి ఎస్‌బీఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం క్యాలెండర్లను బుధవారం ఆ సంఘం అధ్యక్షుడు ఎం.సతీష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కళాశాలకు నూతన భవనం అవసరం ఉందని, ప్రభుత్వం భవనానికి కావలసిన నిధులను త్వరగా విడుదల చేయాలని కోరారు. విద్యార్థులు తప్పనిసరిగా కళాశాలకు హాజరై, ఎంసెట్ తరగతులు వినాలని సంఘం జిల్లా కార్యదర్శి ప్రమీల కోరారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు లలితమ్మ, శంకర్, జయప్రకాష్, నాగేశ్వరరావు, జాన్ పాటిల్, సూర్యప్రకాష్‌రావు, ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కల్లూరు: ప్రభుత్వ కళాశాలల్లో కార్పొరేట్ కళాశాలలను మించి విద్యాబోధన జరుగుతుందని జిల్లా ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎం.సతీష్, డి.ప్రమీలలు పేర్కొన్నారు. కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం జిల్లా పర్యటనలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతన సాంకేతికతను వినియోగించుకుని డిజిటల్ విద్య వైపు కూడా అడుగులు వేస్తున్నారని తెలిపారు. అదే విధంగా ఇంటర్ విద్యా కమిషనర్ ఆదేశానుసారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రత్యేకంగా ఎంసెట్, నీట్ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా జీజేఎల్ఏ, ప్రభుత్వ ప్రిన్సిపల్స్ సంఘం 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జీజేఎల్ఏ ఉపాధ్యక్షుడు శంకర్, నాగేశ్వరరావు, లలిత, పాటిల్, జయప్రసాద్, సూర్యప్రకాష్, కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ ఎ తిరుపతిరావు, ఎస్‌కే అతహార్ అలీ, కె శ్రీనివాసరావు, కె కిరణ్‌కుమార్, కె వరలక్ష్మి, జేఎల్‌వీ ప్రసన్న, బి వీరభద్రం, జి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.